# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

ఆదివారం | 3 | ఆగష్టు | 2025 | పేజీలు: 7





## దుర్గమ్మ సేవలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



7 లో



5 లో

## ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే..

లక్షలో అద్దె చెల్లింపులు

ప్రభుత్వ ఖజానాకు గండి

- ఉయ్యూరు , మనం న్యూస్



## దుర్గ గుడిలో

2 లో

## ఈఈ కోటేశ్వరరావుకు సంకట పరిస్థితి..?

-విజయవాడ పశ్చిమ, మనం న్యూస్

## ఘనంగా బళ్లారి రాఘవ జయంతి వేడుకలు



7 లో

## ఘనంగా పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ



4 లో

రైతుల 10 వేళ్ళు మట్టిలోకి వెళితేనే

## మన 5 వెళ్ళు నోట్లోకి వెళ్తాయి



4 లో

- పెనమలూరు , మనం న్యూస్

రైతే రాజు అనే నినాదానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం

రైతులకు భరోసా కల్పించే పథకానికి నిదర్శనం అన్నదాత సుఖీభవ

కృష్ణా జిల్లా ఇన్చార్జి , కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

## పింగళి వెంకయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు



6 లో

## కరెంట్ బిల్ ఖర్చు లేకుండా చేయాలన్నదే పీఎం సూర్యఘర్ పథకం లక్ష్యం

ఎంపీ కేశినేని శివనాథ్



7 లో

# అట్టడుగు వర్గాల జీవన ప్రమాణాలను పెంచడమే ఎన్డిఏ కూటమి ప్రభుత్వం లక్ష్యం

- **పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా**



**తోట్లవల్లూరు, ఆగస్టు 02 (మనం న్యూస్):** తోట్లవల్లూరు, పెనమకూరు గ్రామాలలో కొత్తగా వితంతు పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 1 లక్షా 16 వేల నూతన వితంతు పెన్షన్లను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల్లో తన నిబద్ధతను చాటుకుంటోందని అన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, సంక్షేమ కార్యక్రమాలను విస్మరించకుండా పేద, అట్టడుగు వర్గాల జీవన ప్రమాణాలను ఉన్నతం చేయడానికి ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు. పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో జనసేనపార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ వారితోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందిగామలో సుపరిపాలనలో తొలి అడుగులో ఏపీ ప్రభుత్వ విప్ ఇంటింటి ప్రచారం



**నందిగామ, ఆగస్టు 2, (మనం న్యూస్)** ఃనందిగామ పట్టణం నాలుగవ వార్డులో శనివారం నాడు నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, వార్డు కౌన్సిలర్ మరియు కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలతో ముఖాముఖి సంభాషిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలైన ఉచిత విద్య, గృహ నిర్మాణం, మహిళా సాధికారత, మరియు రైతు సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆమెఉద్ఘాటించారు. అలాగే, నందిగామ పట్టణ అభివృద్ధికి చేపడుతున్న పనులను కూడా వివరిస్తూ, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మరియు పట్టణ సౌకర్యాల మెరుగుదలపై దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా, కూటమి నాయకులు, స్థానిక నాయకులు, మరియు వార్డు సభ్యులు పాల్గొని, ప్రజలతో కలిసి సంక్షేమ పథకాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమం సుపరిపాలన లక్ష్యాన్ని సాధించడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచిందన్నారు.

# విలువలు-విశ్వసనీయత లేని పార్టీ వైసీపీ

- **నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**




**నందిగామ టౌన్, ఆగస్టు 02 (మనం న్యూస్)** ఒక మహిళపై సభ్య సమాజం తలవంచుకునేలా నీచంగా మాట్లాడిన ప్రసన్నకుమార్ రెడ్డిని పరామర్శించేందుకు జగన్ హెలికాప్టర్ లో వచ్చి, అతడిని పక్కన పెట్టుకుని నిసిగ్గుగా ప్రభుత్వంపై నిందలు వేయడం చూసి మహిళలు సిగ్గుపడుతున్నారని ఎపి చీఫ్ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం నాడు ఆమె తన కార్యాయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విలువలు, విశ్వసనీయత లేని వైసీపీని చూసి ప్రజలు చీదరించుకుంటున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ నెల్లూరు టూర్ అట్టర్ ఫ్లాప్ అని అన్నారు. ఆఖరికి గ్రాఫిక్స్ తో నెల్లూరులో బంగారుపాళ్ళ చూపించుకోవాల్సిన దుస్థితికి దిగజారాడని అన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లి మీద వేసిన కేసులో విజయం సాధించిన వీరుడిలా కనీసం మానవత్వం లేకుండా ప్రచారం చేసుకుంటున్న మనిషి జగన్మోహన్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ చెప్పేది ఒకటి, చేసేది ఒకటి అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి దంపతులు ఇద్దరూ విలువలు, విశ్వసనీయత గురించి ఉపన్యాసాలు బాగానే ఇస్తారు కానీ అస్సలు పాటించరన్నారు. నిన్నటికి నిన్న నెల్లూరులో జనాలు రాలేదని బంగారుపాళ్యం టూర్లో ఉన్న విజువల్స్ సాక్షి టీవీలో చూపించి దిగజారుడుతనానికి పాల్పడతారా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలకు మాత్రమే కుటుంబాలు ఉన్నట్లు, రాష్ట్రంలో ఎవరికీ కుటుంబాలు లేనట్టు జగన్మోహన్ రెడ్డి వాపోతున్నాడని అన్నారు. పల్నాడులో పట్టపగలు తోట చంద్రయ్యా నరికి చంపారే, విశాఖలో డాక్టర్ సుధాకర్ ని మానసిక క్షోభ పెట్టి చంపారే, మద్యం మాఫియాను ప్రశ్నించినందుకు ఓంప్రకాష్ అనే వ్యక్తిని ఆత్మహత్య చేసుకునేలా హింసించారే వాళ్లకు కుటుంబాలు లేవా అని నిలదీశారు. వాళ్ళ కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదు? కేవలం నీకు, నీ పార్టీ వాళ్లకు మాత్రమే కుటుంబాలు ఉన్నాయా జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ఇకనైనా తీరు మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో మనుగడ లేకుండా పోతుందని హెచ్చరించారు.

# రాష్ట్రంలోని 46.86 లక్షల మందికి అన్నదాత సుఖీభవ : యార్లగడ్డ



**గన్నవరం ఆగస్టు 2 (మనం న్యూస్ ):** రైతులకు చేయూతనిచ్చేందుకు తమ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 46.86 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అందిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. శనివారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ రైతులకు అన్నదాత సుఖీభవ పథకం నిధులను యార్లగడ్డ విడుదల చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకాన్ని శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ పథకం కింద రైతులకు రూ. 3,174.43 కోట్ల నిధులు శుక్రవారం రాష్ట్రంలోని రైతులు ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా ప్రతి ఏటా మూడు విడతల్లో ఒక్కో రైతుకు రూ.20 వేలు ఆర్థిక సాయంగా అందిస్తున్నట్లు తెలిపారు. తొలి రెండు విడతల్లో రూ. 2వేలు చొప్పున, మూడవ విడతలో రూ. 6 వేలు రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఈనెల రెండో వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోను కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు యార్లగడ్డ చెప్పారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో దాన్యం డబ్బును రైతు ఖాతాలో జమ చేసిన సంగతి ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో దాన్యం సొమ్ము సకాలంలో ఇవ్వకపోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తమ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డబ్బు చెల్లించినట్లు వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో సాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు యార్లగడ్డ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొడ్డలి చిన్న రామారావు, గుజ్జర్లపూడి బాబురావు, గుడవల్లి నరసయ్య, ఆళ్ల గోపాలకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాసరెడ్డి, గంప శ్రీనివాస యాదవ్, పొలారెడ్డి శ్రీనివాస రెడ్డి, మాదు శివరాంప్రసాద్, యర్కారెడ్డి కోటిరెడ్డి, బొకినాల తిరుపతిరావు, తాగారం కిరణ్, నెక్కటి శ్రీ దేవి, గండికోట సీతయ్య, బెజవాడ రామకృష్ణ,పరుచూరి నరేష్, పోతురాజు, కొండేటి వెంకటరత్నం, పట్టపు చంటి జనసేన నాయకులు మండ యుగంధర్ పామర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు

# దుర్గ గుడిలో ఈ ఈ కోటేశ్వరరావుకు సంకట పరిస్థితి..?



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 02 (మనం న్యూస్):** రాష్ట్రం లోనే అతిపెద్ద దేవస్థానం అయిన విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గ గుడిలో ఎజైల్ సెక్యూరిటీ సంస్థ సిబ్బంది కీలకంగా ఉన్న ఆలయ అధికారులను సైతం బెదిరింపులకు గురి చేస్తున్నట్లుగా సమాచారం. గుడిలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విధులు నిర్వహించాల్సిన సెక్యూరిటీ సంస్థలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని అడ్డు పెట్టుకుని తమకు ఎదురు తిరిగిన వారిపైన కక్ష సాదింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. గతంలో ఈ ఈ కోటేశ్వరరాను ఎజైల్ సెక్యూరిటీ సంస్థకు చెందిన ఓ మహిళా సబ్బందితో వల పన్ని సదరు అధికారిని అశ్లీలంగా ఫోటోలు తీయించి ఓ దిన పత్రికలో నగ్న చిత్రాలతో వార్తలు వేయించిన సందర్భంలు లేక పోలేదు. దుర్గ గుడిపైన పాగా వేసేందుకు సెక్యూరిటీ సంస్థలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని ఆయుధాలుగా వాడుతూ ఎదురు తిరిగిన వారి పైన నగ్నంగా ఫోటోలతో పత్రికలలో వార్తలు వేయించి దుర్గమ్మ ఆలయ ప్రతిష్టను దెబ్బతీసేందుకు యత్నాలు సాగించారనే ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల ఓ భక్తుడి పైన దాడి చేయించి అదే వ్యక్తి పైన స్థానిక పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయించడంతో సదరు భక్తుడు సంచలన లాయర్ సలీం ను ఆశ్రయించారు. దీంతో రంగంలలోకి దిగిన లాయర్ సలీం దుర్గ గుడి ఇఒ కు లీగల్ నోటీసులు పంపారు. దీంతో అసలు సిసి టివి రూములోపలకు వెళ్లి కంప్యూటర్ మోనిటర్ పైన సిసి ఫుటేజీని మొబైల్ తో చిత్రీకరించిన వారిని గుర్తించాలని ఇఒ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఆ వీడియోలను ఇఒ కు ఇవ్వవద్దంటూ ఆ సెక్షన్ తో పాటు కొండ మొత్తం మీద ఇంజనీరింగ్ సెకషన్ కు ఇంచార్జి గా ఉన్న ఈ ఈ కోటేశ్వరరావును బెదిరింపులకు గురి చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. సిసి టివి రూములో ఏం జరిగిందనే వీడియోలను కనుక ఇఒ కు ఇస్తే మళ్లీ నగ్న చిత్రాలతో పేపర్లో వేయిస్తామని, లేదంటే భక్తుడి పైన కేసు నమోదు చేయించినట్లుగా ఈ ఈ కోటేశ్వరరావు పైన కూడా కేసులు నమోదు చేయిస్తామంటూ తీవ్ర స్థాయిలో ఎజైల్ సెక్యూరిటీ సంస్థ కు చెందిన కొందరు సిబ్బంది బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అసలు విషయాన్ని ఇఒ కు చెప్పలేక, అలా అని ఎజైల్ సెక్యూరిటీ సిబ్బందిని ఎదిరించలేక ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన్న చందంగా మారిందని కొండమీద గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిసిటివి రూములో ఏంజరిగిందో తెలియాలంటే నేరుగా ఇఒ శీనా నాయక్ రంగంలో దిగితేనే నిజాలు బయటకు వస్తాయనే వాదనలు వినిపిస్తున్నాయి.



**పామర్రు ఆగస్టు 2 (మనం న్యూస్ )** పామర్రు టౌన్ మార్కెట్ యార్డ్ లో జరిగిన అన్నదాత సుఖీభవ ౖకిసాన్ మొదటి విడత నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు ఊౌఅ వర్ల కుమార్ రాజా సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మీ దాసు గారు, కృష్ణాజిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ గారు, అధికారులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 3.5 లక్షల ఎల్ .ఓ . సీ అందజేత



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 02 (మనం న్యూస్)** కూటమి నేతలతో కలిసి అందజేసిన టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి ను శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి అందజేశారు. 54 వ డివిజన్, వించి పేటకు కు చెందిన బొత్స సూరేకాంతం (60) గాల్ స్టోన్ సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. తనకి శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ .ఓ. సీకొరకు దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 3.5 లక్షల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితురాలి కుమారుడు దుర్గారావు కు అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం




**వీరులపాడు మండలం: ఆగస్ట్ 02 మనం న్యూస్ :** జయంతి గ్రామంలో సచివాలయం నందు శనివారం అర్హత పొందిన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పెన్షన్లు కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో చిదిరాల భరత్ రెడ్డి గువ్వల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి అర్హుడైన వృద్ధుడు వితంతువుకు ,వికలాంగులకు కూటమి ప్రభుత్వం అందించే పెన్షన్ ద్వారా ఆర్థిక భరోసా పొందుతున్నారు. పేద ప్రజల జీవితాలను సుస్థిరం చేయడం, వారికి కనీస అవసరాలు భరోసా కనిపించడం మన ప్రభుత్వ ధ్యేయం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలన ఫలితంగా ప్రతి ఇంటికి సంతోషం చేరుతుంది భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను గ్రామాలకు తీసుకెళ్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ సెక్రెటరీ రామారావు సచివాలయం సిబ్బంది మరియు కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏజీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎడి ప్రసాద్ ని సన్మానించిన జి ఎస్ ఆర్ వెంచర్స్



**మైలవరం ఆగస్టు 02 మనం న్యూస్:** స్థానిక సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్ కోర్టుకు ప్రభుత్వం తరపున కేసులు వాదించుటకు సహాయ ప్రభుత్వం న్యాయవాదిగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏజీపీగా ఏ డి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రముఖ జి ఎస్ ఆర్ వెంచర్స్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహాయ ప్రభుత్వం న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించి, మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు



**పెనుగంచిప్రోలు ఆగస్టు 2 (మనం న్యూస్):** చిలకల్లు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ సరళ ఆదేశాల మేరకు సూపర్వైజర్, కే ఉషారాణి ఆధ్వర్యంలో శనివారం పెనుగంచిప్రోలు గ్రామంలో 1వ సెంటర్ నుండి ,17 వ సెంటర్ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంల లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిడ్డ పుట్టిన అరగంట లోపు ముర్రుపాలు పట్టించాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని తల్లిపాలు సులభంగా జీర్ణం అవుతాయని , రోగనిరోధక శక్తిని పెంచుతాయి, అని గర్భవతులకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎం. సువర్చల, ఎం.రాజ్యలక్ష్మి, ఏఎన్ఎం లు,ఆశాలు,గర్భవతులు బాలింతలు, అత్తలు, తల్లులు అంగన్వాడి హెల్పర్స్, పాల్గొన్నారు.

# రైతులకు ఆర్థిక సహాయం అందజేత



**నందిగామ, 02 ఆగస్టు (మనంన్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందజేస్తూ తన నిబద్ధతను చాటుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 30,216 మంది రైతు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 15.108 కోట్ల ఆర్థిక సహాయం అందించబడిందనీ. అలాగే, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం కిసాన్) పథకం కింద 28,054 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున రూ. 5.6108 కోట్లు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ) ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం చేపట్టిన 'సూపర్ సిక్స్' హామీల్లో ఒక ముఖ్యమైన భాగం అన్నారు.ఈ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం పొందడమే కాకుండా, వ్యవసాయ రంగంలో స్థిరత్వం మరియు సమృద్ధిని సాధించే దిశగా అడుగులు వేయగలుగుతారని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వెళ్తోందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ఒక మైలురాయి అనీ. ఈ పథకం ద్వారా నందిగామ నియోజకవర్గంలోని వేలాది రైతులకు ఆర్థిక ఊతం అందుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి, అలాగే ఈ పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం కింద రైతులకు అందిన ఆర్థిక సహాయం వారి వ్యవసాయ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని,రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంతో పాటు వారి జీవనోపాధిని మెరుగుపరుస్తుందని తంగిరాల సౌమ్య విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పథకం రైతులకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని, ఆశాభావాన్ని నింపే ఒక సంకేతంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అందిన ఈ ఆర్థిక సహాయం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగం సమృద్ధికి, రైతుల సంక్షేమానికి ఒక బలమైన ఆధారంగా నిలుస్తుంది.ఈ కార్యక్రమం రైతాంగానికి కొత్త ఉత్తేజాన్ని, ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తూ, కూటమి ప్రభుత్వం యొక్క రైతు సంక్షేమ హామీలను నెరవేర్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మార్కెట్ యార్డ్ చైర్మన్లు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, శ్రీమతి పిట్టల శ్రీదేవి, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, వివిధ హోదాల రైతు నేతలు,క్లస్టర్ ఇన్చార్జులు, కూటమి నేతలు, తెదేపా నేతలు,కార్యకర్తలు, అభిమానులు,పార్టీ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం




**నందిగామ, ఆగస్టు2, (మనం న్యూస్):** నందిగామ లో ఉన్న ఎస్ టి యు భవనంలో జరిగిన ఎస్ఎఫ్ఐ మండల మహాసభ నిర్వహించారు. ఈ మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలని,పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని,అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికి తల్లికి వందనం, వసతిదీవెన,విద్యదీవెన ఇవ్వాలని, జి.ఓ నెంబర్ 77ను వెంటనే రద్దు చేసి పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని అని కోరారు. బిజెపి ప్రభుత్వం జాతీయ విద్యా విధానం (ఎన్.ఈ.పి) పేరుతో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే పద్ధతులు కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం సరికాదని తక్షణమే విద్యరంగానికి నష్టం చేసే వాటిని తొలగించాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీలు వెంటనే అమలు చేయాలని,ఆయన డిమాండ్ చేశారు.పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్.కాస్మొటిక్స్ చార్జీలు పెంచాలని పెండింగ్ లో ఉన్న నాడు - నేడు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. షేక్ కాజు - మండల కార్యదర్శిగా నరసింహ- మండల అధ్యక్షుడుగా అభిషేక్ - ఉపాధ్యక్షుడుగా కిషోర్ - సహాయ కార్యదర్శిగా కమిటీ సభ్యులుగా చంటి,ఆశిష్,అజయ్ కుమార్, ఉదయ్,కిరణ్,భార్గవ్,వినయ్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహ, అభిషేక్, కిషోర్, ప్రయోధర్, ప్రేమ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందజేత




**హనుమాన్ జంక్షన్ : ఆగస్ట్ 2 ( మనం న్యూస్ ):** హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘంటసాల పాల్ టెక్నిక్ కాలేజ్ లో అగ్రికల్చర్ డిప్లొమో చదువుతున్న హనుమాన్ జంక్షన్ కు చెందిన విద్యార్థిని బొంకూరి హంసిక కు శనివారం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించాలన్నదే తమ ధ్యేయమని విద్యాభివృద్ధి కి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కృషి చేస్తుందని చదువొక్కటే బౌషత్ ను మార్చ గలుగుతుందని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ బాణాల నరసింహారావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, కొట్నాని రామచంద్రరావు, జే వి వి సత్యన్నారాయణ, గంటా సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు

# పింగళి వెంకయ్య కు భారతరత్న ఇవ్వాలి



**హనుమాన్ జంక్షన్ : ఆగస్ట్ 2 ( మనం న్యూస్ ):** జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య తెలుగు జాతికి గర్వకారణం అని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మారుబోయిన మాట్లాడుతూ పింగళి వెంకయ్య త్రివర్ణ పతాకం రూపకర్త గానే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశానికి విస్తృత సేవలు అందించారని అన్నారు. పరిశోధకునిగా, అధ్యాపకునిగా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ బాణాల నరసింహారావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, కొట్నాని రామచంద్రరావు, జే వి వి సత్యన్నారాయణ, గంటా సత్యన్నారాయణ, గోళ్ళ మల్లిఖార్జున రావు, బెజవాడ శ్రీరామ మూర్తి, వడ్డి రాజేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ ,లయన్ తాడి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్య జయంతి వేడుకలు




**మైలవరం ఆగష్టు 02 మనం న్యూస్::** కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడుతూ మనకి స్వాతంత్రం రావటానికి పింగళి వెంకయ్య చూపిన ప్రతిభను మరియు ఆయన చేసిన వ్యవసాయ పరిశోధన గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ బి రమేష్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ ప్రసంగిస్తూ పింగళి వెంకయ్య విద్యాభ్యాసం, స్వాత్యంత్రంలో చేసిన స్ఫూర్తిని మరియు జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతను మరియు వాటి రంగు యొక్క విశిష్టతను, జెండా రూపకల్పనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, డీన్స్, వివిధ విభాగాధిపతులు, మరియు యన్.యస్.యస్.ప్రోగ్రాం అసిస్టెంట్ ఆఫీసర్ ఎస్ .ఉమామహేశ్వర రెడ్డి . ఎన్.సి.సి కో ఆర్డినేటర్ ఆర్.పవిత్ర పాల్గొన్నారు.

## అట్టహాసంగా సామినేనిఉదయభాను జన్మదిన వేడుకలు

**జగ్గయ్యపేట ఆగస్టు 2 మనం న్యూస్:** జనసేన జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను జన్మదిన వేడుకలను అభిమానులు కార్యకర్తలు నేతల మధ్య అట్టహాసంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని సామినేని ఉదయభాను నివాసం వద్ద భారీగా తరలివచ్చిన కార్యకర్తలు అభిమానుల సమక్షంలో సామినేని ఉదయభాను , ఆయన సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో అభిమానుల హర్షద్వానాల మధ్య అట్టహాసంగా భారీ కేకును కట్ చేశారు. పెద్ద సంఖ్యలో అభిమానులు తీసుకువచ్చిన భారీ కేక్ కటింగ్ లు , అభిమానులు సేవా కార్యక్రమాలు, భారీ గజ మాలతో ఉదయభాను దంపతులకు నేతలు కార్యకర్తలు అభిమానులు ఘన సన్మానాలను చేసి శుభాకాంక్షలు తెలిపారు.జగ్గయ్యపేటనియోజకవర్గం, జిల్లా లోని పలు ప్రాంతాల నుండి భారీగాతరలి వచ్చిన ఉదయభాను అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గ జనసేన పార్టీ సభ్యులు పట్టణ వీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పలు కుడల్లో బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారిని ఉదయభాను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సామినేని ఉదయభాను జన్మదిన సందర్భంగా పలు కూ డళ్ళల్లో అభిమానులుఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు విశేషంగా ఆకర్షించాయి.



## చిన్నారుల ఆరోగ్య భవితకు తల్లిపాలు పునాది



- ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ సరోజినీ

**ఉయ్యూరు ఆగస్ట్ 2 (మనం న్యూస్):** చిన్నారుల ఆరోగ్య భవితకు తల్లిపాలు పునాది అని ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ సరోజిని అన్నారు. మండలంలోని పెదవోగిరాల, ఆకునూరు గ్రామాల్లో జరిగిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. బేబీ సరోజినీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమాన్ని లబ్ధిదారులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిపాలు బిడ్డ హక్కు అని ముర్రిపాలు అప్పుడే పుట్టిన శిశువుకు తప్పక తాగించాలని సూచించారు. గ్రామ గ్రామాన తల్లిపాలకు మద్దతు ఇచ్చే స్థిరమైనవ్యవస్థను ఏర్పాటుచేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తోపాటు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య,శిబిరాలకు విశేష స్పందన



**జగ్గయ్యపేటఆగస్టు 2 మనం న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఉక్కు కళావేదిక ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో పాల్గొన్న బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను వైద్య సలహాలను అందించారు.. విజయవాడ బెస్ట్ హాస్పిటల్ వారి ఉచిత మెగా వైద్య,రక్త శిబిరాన్ని అలాగే పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి శిబిరాలను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి కుటుంబ సమేతంగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉక్కుకాల వేదిక నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి వందలాదిగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు రక్తాన్ని దానం చేసారు. వారికి ప్రోత్సాహకంగా ప్రశంసా పత్రాలు మరియు జనసేన పార్టీ గ్లాస్ గుర్తును ఉదయభాను వారికి అందజేశారు. అలాగే నియోజకవర్గం నుండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఉచిత పరీక్షలు చేయించుకొని మందులను ఉదయభాను పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని జనసేన పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ అన్నదానానికి వేల మందికి పైగా తరలివచ్చి అన్నదానాన్ని స్వీకరించారు. వైద్య శిబిరంలో సేవలు అందించిన వైద్యులకు సామినేని ఆత్మీయ సత్కారాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో సామినేని ఉదయభాను సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను, సామినేని వెంకట కృష్ణ ప్రసాద్, సామినేని ప్రశాంత్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో అభిమానులు జనసేన నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా నంబూరి రవి జన్మదిన వేడుకలు



**జగ్గయ్యపేట ఆగస్టు 2 మనం న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పార్టీ రైతు విభాగ రాష్ట్ర కార్యదర్శి నంబూరి రవి జన్మదిన వేడుకలను పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా నిర్వహించారు. నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేకును కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నంబూరి రవి కి తన్నీరు నాగేశ్వరరావు ఆత్మీయ సత్కారం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల శ్రీనివాస్ గౌడ్, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, శివరాత్రి పృధ్వీ రాజు, చింతకుంట్ల వెంకటరెడ్డి, దర్శి వెంకటేశ్వర్లు, దర్శనాల వెంకటరమణ, చల్లా సుశీల, చింతల కుమారి, పాపినేని వెంకటేశ్వరరావు, రామిని ఉపేందర్ రెడ్డి, పింగళి నరసింహారెడ్డి, మోరే దుర్గాప్రసాద్, గడ్డం రామకృష్ణ, గోట్టిపాళ్ళ సురేష్, పెడమర్తి ప్రభు, ఉప్పెల్లి పెంటయ్యా, ఆర్టీసీ రిటైర్డ్ ఖాదర్ బాబు, షేక్ వలి, చింతల కాలేశ్వరరావు, దేవరశెట్టి వీరాంజనేయులు, పూర్ణ కంటి బాబురావు పాల్గొన్నారు.

## ఘనంగా పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ



**మచిలీపట్నం, ఆగస్టు 02, (మనం న్యూస్):** కలెక్టరేట్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య జయంతి, బళ్ళారి రాఘువ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఇన్చార్జి జిల్లా కలెక్టర్ గీతాంజలి శర్మ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకొల్ల నారాయణరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులను ఆదుకోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ పెట్టుబడి సాయం కింద మొదటి విడత మొత్తాన్ని రైతుల ఖాతాలో ఆన్లైన్ విధానంలో జమ చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం సబ్సిడీతో కూడిన ఎరువులు విత్తనాలను సకాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తుందని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసే విధంగా క్రిమి సంహారక రసాయనాల వాడకాన్ని తగ్గించి అధిక దిగుబడి పొందే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు సలహాలను అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## రైతుల 10 వేళ్ళు మట్టిలోకి వెళితేనే మన 5 వెళ్ళు నోట్లోకి వెళ్తాయి

- రైతే రాజు అనే నినాదానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం
- రైతులకు భరోసా కల్పించే పథకానికి నిదర్శనం అన్నదాత సుఖీభవ
- కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**పెనమలూరు ఆగస్టు 2 (మనం న్యూస్):** పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు లో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కంకిపాడులో రైతుల ఖాతాల్లో జమ చేసే బహిృకృత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి ప్రారంబించిన ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి, కృష్ణా జిల్లా ఇంచార్జి మంత్రి సుభాష్ తో పాటు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, తూర్పు ఎమ్మెల్యే విజయవాడ గద్దె రామ్మోహన్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ రైతులు 10వేళ్ళు మట్టిలోకి వెళ్తేనే మన 5వేళ్ళు మన నోట్లోకి వెళ్తాయని అలాంటి రైతులకు మనం ఎల్లవేళలా అండగా ఉండాలని రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని చేపట్టామని ఈరోజు అందరి రైతుల అకౌంట్లో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేశామని తెలిపారు. సాగు భూమి ఉన్న పతి రైతు కుటుంబానికి, అటవీ భూమి సాగుచేసుకొనే కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14000 పిఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6000 వెరసి సంవత్సరానికి 20000 చొప్పున ఆర్థిక సహాయం రైతులు కు అందచేస్తున్నాం.ఈ ఖరీఫ్ 2025 లో క్రాప్ బుకింగ్ డేటా ఆధారంగా సొంత భూమిలేని కవులు సాగుదారుడుకు ధ్రువీకరించిన తర్వాత అక్టోబర్ నెలలో పదివేలు అందజేస్తామన్నారు. ఈ రోజున 4685,838 రైతు ఖాతాలో 3174 కోట్లు కేంద్ర రాష్ట్ర నిధులు జమ చేయడం జరిగింది. ఇది రైతుల పక్షాన కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం, సబ్సిడీపై ఎరువులు, డ్రోన్ లు,విత్తనాలు పొలం పిలుస్తుందని అనే కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు ద్వారా రైతులకు సూచనలు చేస్తున్నం.ముఖ్యం గా కృష్ణా జిల్లా లో పిఎం కిసాన్ ద్వారా 22.73 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 66.93 లక్షలు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడం జరిగింది. అన్నదాత సుఖీభవ అంటే అన్నదాత అంటే రైతు సుఖీభవ అంటే సుఖంగా ఉండడం అని అర్థం. అలాంటి రైతు అప్పుల బారిన పడకుండా రైతు కు ఆసరుగా ఉండే అందుకే ఈ పథకాన్ని ప్రవేశపెట్టాంవ్యవసాయం సులభతరంగా ఉండేందుకు డ్రోన్ల సహాయంతో మందులు పిచికారి చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. సుమారు జిల్లాలో 1450టన్నులు యూరియాని అందజేయడం జరిగింది. ఇంత సంక్షేమం చేస్తుంటే బుద్ధి లేని వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వమే విషం చిమ్ముతుంది. ఈ అభివృద్ధి జగన్మోహన్ రెడ్డికి కనిపించట్లేదా అని నేను అడుగుతున్నా ఇకనైనా వైసీపీ కుక్కలు అసత్య ప్రచారాలు మానుకొని కళ్ళు తెరిచి చూడాలని ఏదేవా చేశారు ఇలాగే వైసీపీ అసత్య ఆరోపణలు చేసుకుంటూ వెళ్తే ఈసారి ఒక్క సీటు కూడా రాదు అని చెప్పి ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హెల శానన్, ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ పలమనేని సత్యనారాయణ నాని గారు, కంకిపాడు ఏఎంసీ చైర్మన్ అన్ని ధన రామ కోటేశ్వరరావు, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండ ప్రవీణ్ కుమార్, కంకిపాడు ఎంపీపీ నేరుసు రాజ్యలక్ష్మి,టిడిపి జిల్లా స్పోక్స్ పర్సన్ గోలి వసంత కుమార్, కంకిపాడు సర్పంచ్ బాకీ. రమణ,అధికారులు,రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



**జగ్గయ్యపేట ఆగస్టు 2 మనం న్యూస్:** పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ సిడిపిఓ బి.సరళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 1 నుండి 7 వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా 9,10,11,14 వార్డుల్లోని గర్భిణీలకు, బాలింతలకు మరియు వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లిపాలు అమృతంతో సమానం, తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లల మెదడు అభివృద్ధికి మరియు ఎటువంటి అనారోగ్యాలకు గురికాకుండా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ గ్రేడ్ 1 సూపర్వైజర్ రజనీజ్వాల, సువర్ణ, టాటా ట్రస్ట్ ప్రోగ్రామ్ అసోసియేట్ మాధురి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, వార్డుల్లోని తల్లులు పాల్గొన్నారు.

## రైతు కళ్లలో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం




**జగ్గయ్యపేట ఆగస్టు 2 మనం న్యూస్:** రైతు సంక్షేమం,రైతు కళ్ళల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం అని ఇచ్చిన మాట ప్రకారం రైతును అన్ని విధాలుగా ఆదుకునేందుకు రైతులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ లు తెలిపారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ - 5 పథకం జగ్గయ్యపేటలో ఘనంగా ప్రారంభించారు. శనివారం జగ్గయ్యపేట అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం.రఘురాం ,శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రైతులకు రూ. 20,000/- ఆర్థిక మద్దతు అందించబడుతుందనీ, ఇందులో: కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ. 6,000/- (పీఎం కిసాన్), రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 14,000/- మంజూరవుతుంది.ఈ మొత్తం రెండు దశల్లో మంజూరవుతుంది - మొదటి విడతగా రూ. 5,000/-, రెండవ విడతగా రూ. 2,000/- రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయబడతాయి అని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో రైతుల ఖాతాల్లో రూ. 17కోట్ల 4 లక్షలతో నేరుగా రైతుల ఖాతాల్లోజమ చేయడం జరిగింద నీ వివరించారు. రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుక్షణం వారికి అండగా ఉండేందుకు కృషి చేస్తున్నారని నేతల వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,ముల్లంగి రామకృష్ణారెడి,కట్ట నరసింహారావు, కొటారూ సత్యనారాయణ ప్రసాద్,కానూరు కిషోర్,ధూళిపాల లక్ష్మణరావు,యానాల గోపీచంద్, కన్నెబోయిన రామలక్ష్మి, అమ్మనబోయిన రాణి, గింజపల్లి రమేష్, జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి,గాలం కృష్ణ,మన్నే నారాయణ రావు, గింజుపల్లి వెంకట్రావు. బీజేపీ నాయకులు: యాం పొంగు రాజా, నల్లబోతు శివ, పగిడిపర్తి తిరపయ్య ,తదితరులు వ్యవసాయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను తల్లులు గుర్తించాలి



**చల్లపల్లి, ఆగస్టు 02 (మనం న్యూస్):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మొవ్వ ఐసిడిఎస్ పరిధిలోని చల్లపల్లి ఘంటసాల మొవ్వ మండలాల పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు.తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఎస్ రాణి జ్యోతి ప్రజ్వల గావించి ప్రారంభించారు.పుట్టిన బిడ్డకు తల్లిపాలు వెంటనే అందించడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసిడిఎస్ అధికారులు పేర్కొన్నారు.తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కిషోర బాలికలచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి వాటికి నీళ్లు పోసి సంరక్షించాలని తెలిపారు.పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు అందించడం బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని, తల్లులకు, గర్భవతులకు అవగాహన కల్పించారు.

# పింగళి వెంకయ్య తెలుగు జాతికి గర్వకారణం



- **ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**అవనిగడ్డ, జులై 2 (మనం న్యూస్) :** పింగళి వెంకయ్య తెలుగు జాతికి గర్వకారణం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం అవనిగడ్డ గాంధీక్షేత్రంలో జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వెంకయ్య విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింగళి వెంకయ్య త్రివర్ణ పతాక రూపకర్తగానే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశానికి విస్తృత సేవలు అందించారన్నారు. పత్తి పరిశోధకునిగా, వజ్రాల పరిశోధకునిగా, అధ్యాపకునిగా వెంకయ్య సేవలు చేశారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, నాయకులు యలవర్తి నాగరాజ మునేశ్వరరావు (చిన్నా), శోభిల ఏడుకొండలు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి


- **దివి ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు**




**అవనిగడ్డ, జులై 2 (మనం న్యూస్) :** స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని దివి ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు విజ్ఞప్తి చేశారు. శనివారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎస్.వీ.ఎల్ క్రాంతి కళాశాలల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ, మోపిదేవి శాఖల ప్రతినిధులు విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు పురస్కరించుకొని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఈ నెల నాలుగో తేదీ ఉదయం తొమ్మిది గంటలకు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతానికి తమవంతు సహకారం అందిస్తామని తహసీల్దార్ కే.నాగమల్లేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాదేవి, సీఐ యువకుమార్, ఎస్ఐ శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మోపిదేవి శాఖ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, రెడ్ క్రాస్, నవజీవన్ విద్యాసంస్థల అధినేత కొండవీటి ఈశ్వరరావు, రెడ్ క్రాస్ అవనిగడ్డ సబ్ బ్రాంచ్ ప్రతినిధులు తుంగల వెంకట గిరి, గరికపాటి హరిప్రసాద్, కోడూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రైతులకు వెంటనే యూరియా, డిఏపి సరఫరా చేయాలి

**చల్లపల్లి, జులై 2 (మనం న్యూస్) :** రైతులకు చాలీచలకుండా అరకొరగా ఎరువులు అందిస్తూ చేతులు దులుపుకుందామనుకునే ధోరణికి కూటమి ప్రభుత్వం స్వస్తి పలకాలని, రైతులకు పూర్తిస్థాయిలో యూరియా, డిఏపి ఎరువులను తక్షణమే సరఫరా చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పురిటిగడ్డ ప్రాథమిక వ్యవసాయ సహకారా పరపతి సంఘం (పిఏసిఎస్)ను శనివారం పరిశీలించారు. యూరియా, డిఏపి నిల్వలు ఎంత ఉన్నాయి, ఎలా పంపిణీ చేస్తున్నారని పిఏసిఎస్ సెక్రటరీ నాగేశ్వరరావును అడిగారు. ప్రస్తుతం స్టాకు తక్కువుగా ఉంటం వల్ల ఎకరాకి అరబస్తా చొప్పున యూరియాను రైతులకు ఇస్తున్నామని వివరించారు. సోమ, మంగళవారాల్లో మరోసారి లోడు వస్తుందని రాగానే అందరికీ ఇస్తామన్నారు. అందరూ ఒకేసారి నాట్లు వేయటం వల్ల కొరత వచ్చినట్లు నాగేశ్వరరావు చెప్పారు. ఇంతలో రమేష్ బాబు కల్పించుకుని విడతల వారీగా నాట్లు వేయాలని ఏమి రూలు లేదని, అదునును బట్టి రైతాంగం నాట్లు వేసుకుంటారని తెలిపారు. ఇంకా రమేష్ బాబు మాట్లాడుతూ ఎకరానికి బస్తా చొప్పున యూరియా అవసరం కాగా కేవలం అరబస్తా చొప్పన మాత్రమే ఇచ్చి చేతులెత్తేయటం సిగ్గుచేటన్నారు. రైతులకు కొరత లేకుండా పూర్తిస్థాయిలో ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని నొక్కిచెప్పారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని దాదాపు అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో ఇదే పరిస్థితని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటీవల అవనిగడ్డ వ్యవసాయాధికారి దగ్గరకు వెళ్ళి అడిగితే అవనిగడ్డ పరిధిలోని నాలుగు మండలాల్లోని అన్ని పిఏసిఎస్ లలో యూరియా, డిఏపి నిల్వలు ఉన్నట్లు చెప్పారన్నారు. తీరా అన్ని చోట్లా పరిశీలిస్తే కేవలం ఒక్క నాగాయలంక మండలంలోని గుల్లలమోద, కమ్మవారిపాలెం మొత్తం మీద రెండు పిఏసిఎస్ లలో మాత్రమే యూరియా, డిఏపి నిల్వలు ఉన్నాయని, ఇది కూటమి ప్రభుత్వం పనితీరుకు, ముందుచూపుకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. గత జగన్మోహనరెడ్డి ప్రభుత్వ హయాంలో మిషన్ తో కోసిన బిపిటి దాన్యాన్ని కల్లాల్లోనే రూ.2200ల చొప్పన కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వ హయాంలో గత ఏడాది రైతులు దిక్కులేక కేవలం రూ.1600లు, రూ.1700లకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఫలితంగా కూటమి ప్రభుత్వ పుణ్యమా అని పంటలు బాగా పండినా సరైన ధర లభించక రైతులు ఎకరాకు రూ.30వేల వరకూ నష్టపోయారని అన్నారు. ప్రస్తుత సీజన్ ప్రారంభంలోనే ప్రభుత్వం సరిపడా ఎరువులు సరఫరా చేయలేకపోకపోవటం వల్ల ఆరంభంలోనే రైతులు నష్టపోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత ఏడాది పండించిన పంటమీద నష్టపోతే ఈసారి పంటమీదే నష్టపోయే దుస్థితి దాపురించిందని ఆవేధన వ్యక్తంచేశారు. ఇది ఇలాగే కొనసాగిగే ఖచ్చితంగా రైతు ఉద్యమం అనేది మొదలవుతుందని హెచ్చరించారు. అక్కడ వరకూ తెచ్చుకోకుండా కూటమి ప్రభుత్వ మేలుకుని అన్ని పిఏసిఎస్ లలో అన్ని చోట్లా యూరియా, డిఏపి కొరత లేకుండా సరఫరాచేసి రైతులకు అవసరమైన మేరకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అనంతరం రైతులుకు వెంటనే సరిపడా యూరియా, డిఏపి పూర్తిస్థాయిలో సరఫరా చేయలని కోరుతూ పిఏసిఎస్ కార్యదర్శికి రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో అవనిగడ్డ జడ్పీటీసీ సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రచార కమిటీ విభాగ కార్యదర్శి గాజుల జయగోపాల్, వైసిపి ఘంటసాల మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావు, నడకుదురు, పులిగడ్డ సర్పంచులు గొరిపర్తి సురేష్, విజయ్, పార్టీ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, మోపిదేవి ద్వారకానాద్, వెనిగళ్ల తారకజగదీష్, జుజ్జువరపు భాగ్యారావు, గొరిపర్తి రమేష్, రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# అద్దె భవనాల్లోనే..

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు అనునిత్యం మెరుగైన సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఏళ్ల తరబడి ప్రైవేటు భవనాల్లో కూనరిల్లుతున్నాయి. అరకొర సౌకర్యాలు నడుమ ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. ఈ క్రమంలో లక్షలాది రూపాయలు అద్దెల రూపంలో ప్రభుత్వం, ప్రజాధనాన్ని ప్రైవేటు పాలు చేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉయ్యూరు పట్టణంలో కేంద్ర, రాష్ట ప్రభుత్వాలకు చెందిన కార్యాలయాలు మెండుగా ఉన్నాయి. ప్రజలకు సేవలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరి. ఈ క్రమంలో ఉయ్యూరు మండల పరిషత్ కార్యాలయం మహిళా సమాఖ్య భవనంలో అద్దెకు ఉండగా, తాసిల్దార్ కార్యాలయం మార్కెట్ యార్డ్ గెస్ట్ హౌస్ లోను, ఆర్డీవో కార్యాలయం మార్కెట్ యార్డ్ మీటింగ్ హాల్లోను కొనసాగుతున్నాయి. వీటికి తోడు సివిల్ సప్లై మార్క్ఫెడ్ భవనాలు సైతం మార్కెట్ యార్డ్ లోని కొనసాగుతున్నాయి. వీటికి తోడు సెంట్రల్ ఎక్సైజ్, స్టేట్ ఎక్సైజ్ లతోపాటు లేబర్, పోస్టల్ సబ్ ట్రెజరీ, రిజిస్టర్ ఆఫీస్ లు అద్దె భవనంలోనే సుమారు 20 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన డీఎల్పిఓ ఆఫీస్ , వెలుగు కార్యాలయం, డి ఎల్ డి వో కార్యాలయం , ఆర్టీవో కార్యాలయం , విద్యుత్ శాఖ డి ఈ ఈ కార్యాలయం రైతు బజార్ తో పాటు ఉయ్యూరు పట్టణంలో సుమారు పది వార్డు సచివాలయాలు, మండలంలో ముదునూరు, పంచాయతీ కార్యాలయం పాటు చివరకు న్యాయస్థానం (ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టు ) సైతం అద్దె భవనాల్లో దర్శనమిస్తున్నాయి. స్థానికేతరులు పాలకులు కావడంతో, వారికి పట్టణం పట్ల చిత్తశుద్ధి లేకపోవడంతో ఏళ్ల తరబడి ప్రైవేటు భవనాల్లో ప్రభుత్వం కార్యాలయాల్లో నిర్వహిస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ప్రైవేటు పాలు చేస్తున్న పరిస్థితుల నెలకొన్నాయి. శాఖల మధ్య సమన్వయ లోపం అన్ని ప్రభుత్వ శాఖలు కావడం తో అద్దె బకాయలు కోట్లకు చేరినాయి. ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యల్లో భాగంగా అన్ని కార్యాలయాలకు ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## దాతల సాయం కు శాపం..

ప్రజాసేవలో భాగంగా ఓ దాత దాతృత్వంతో లక్షలాది రూపాయలు విలువచేసే భూమిని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి గండిగుంట శివారు కాకాని నగర్ లో ఉచితంగా దానం చేశారు . సుమారు 10 సంవత్సరాల క్రితం ఉయ్యూరు శివారు కాకాని నగర్ ప్రాంతంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దాతృత్వంతో సుమారు ఎకరం భూమిని దానంగా ఇచ్చి ప్రభుత్వ కార్యాలయాలకు రిజిస్ట్రేషన్ చేశారు. నాటినుండి నేటి వరకు కార్యాలయాల నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో దాతల ఆశయానికి శాపం పట్టుకుంది. ఆ ప్రాంతంలో తాసిల్దార్ , మండల పరిషత్, ఐసిడిఎస్, ఉయ్యూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ తో పాటు రూరల్ స్టేషన్ లు నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించారు. ప్రభుత్వం నిర్మాణానికి సొంత నిధులు కేటాయించగా అసంపూర్తిగానే నిర్మాణ దశలో దర్శనమిస్తున్నాయి. ప్రజా సేవలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి దాతల సాయాన్ని ప్రజాసేవకు ఉపయోగపడేలా ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని కోరుతున్నారు. ఉన్నతాధికారుల చర్యలతో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం వేగవంతంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన హోంగార్డ్సను అభినందించిన జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం, ఆగస్టు 02,(మనం న్యూస్):** కృష్ణా జిల్లా పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హోంగారడ్స్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించిన కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో విజయం సాధించి కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించగా వారందరిని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ప్రత్యేకంగా అభినందించారు. కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ద్వారా ఈ విజయాన్ని సాధించగలిగారని , హోంగారడ్స్ నుండి కానిస్టేబుల్ స్థాయి సాధించడం తమ తోటి వారికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ తెలిపారు.ఇతర హోంగార్డ్స్ కూడా వారి లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని, నిరంతరంగా శ్రమించి విజయాన్ని సాధించాలన్నారు.

# ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం, ఆగస్టు 02, (మనం న్యూస్):** జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 147 వ జయంతి సందర్భంగా వెలుగు ఫౌండేషన్, కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, వెలుగు ఫౌండేషన్ చైర్మన్ చందమామ బాబు పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో గాంధీజీ పిలుపుమేరకు భారతదేశానికి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని రూపొందించి దేశ ప్రజలలో స్వాతంత్రకాంక్షను పెంచిన మహనీయులు పింగళి వెంకయ్య అని తెలిపారు. ఆనాటి కాలంలోనే వ్యవసాయ పరిశోధనలో అనేక పరీక్షలు జరిపి రైతులకు అధిక దిగుబడి నుంచి విత్తనాలను అందించి పత్తి వెంకయ్యగా పేరు గడించిన మహనీయులు అని తెలిపారు. కృష్ణాజిల్లాలో బట్టల పెనుమర్రు గ్రామంలో జన్మించి అధ్యాపకునిగా ఆంధ్ర జాతీయ కళాశాలలో విద్యను బోధించి ఎంతోమందిని విద్యావేత్తలుగా తీర్చిదిద్దిన మహనీయులు పింగళి వెంకయ్య అని కొనియాడారు.

## దుర్గమ్మ ఉచిత ప్రసాదం పంపిణీకి విరాళం



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 2 (మనం న్యూస్):** బి విశ్వనాథ శాస్త్రి మహాలక్ష్మి దంపతులు తాడేపల్లి గుంటూరు జిల్లా వాస్తవ్యులు ఈరోజు శ్రీ అమ్మవారి ప్రతిరోజు సిరి అమ్మవారి ఆలయమునందు ఉచిత ప్రసాదం పంపిణీ స్కీమునకు విరాళముగా రూ.1,01,116/- ఆలయ కార్యనిర్వహణాధికారి వారిని కలిసి విరాళం అందజేశారు.

## కృష్ణానది పరివాహక ప్రాంతాలు క్షేత్రస్థాయిలో పరిశీలన

• **వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 02 (మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణానది ప్రవాహిక ప్రాంతాలైన పునమిఘాట్, భవాని ఘాట్, మరియు సివిఆర్ ఫ్లైఓవర్, ఊర్మిళ సుబ్బారావు నగర్ పర్యటించి వరద ముంపు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ముంపు ప్రాంతాలలో ముందస్తు చర్యల్లో భాగంగా ఆయిల్ ఇంజన్ మరియు మిషనరీతో వరద నీరు ప్రవాహం నివాస ప్రాంతాలకు రాకుండా చర్యలు తీసుకొని ఫ్లడ్ డ్యూటీ టీమ్స్ ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఊర్మిళ సుబ్బారావు నగర్ మరియు సివిఆర్ ఫ్లై ఓవర్ మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్ లలో జరుగుతున్న డీసిల్టింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలో డిసిల్టింగ్ పనులను నిరంతరాయంగా చేస్తుండాలని ఎప్పటికప్పుడు సిల్ట్ లను తీస్తూ నీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి వీల్ చైర్ బహుకరణ



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 02 (మనం న్యూస్):** 48వ డివిజన్, చిట్టి నగర్ కు చెందిన పగిడిపల్లి సునీల్ ( 28 ) కు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో వీల్ చైర్ ను బహుకరించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి బాధితుడి తండ్రి రాము కి అందజేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయ శాఖ, మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు ఉపకరణాలను అందజేస్తున్నారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని నిరూపిస్తున్నారు. పశ్చిమలోని వికలాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ఎన్డీఏ కూటమి నేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. దివ్యాంగుడు సునీల్ తండ్రి పగిడి పల్లి రాము తన కుమారుడు నడవలేని స్థితిలో మంచానికి పరిమితమై ఉన్నాడని వీల్ చైర్ ను అందజేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ను కోరగా ఆయన వీల్ చైర్ కోసం ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. నడవలేని స్థితిలో ఉన్న తన కుమారుడుకు వీల్ చైర్ అందించడంతో ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారు.

## బెరం పార్క్ లో నృత్య పోటీలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 02(మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ ఆదేశాల మేరకు బరం పార్క్ లో నృత్య పోటీలు ఈ నెల 3 ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుండి ప్రారంభమవుతాయన్నారు విజయవాడ నగర పలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆగస్టు 3, 2025 తో మొదలై ప్రతి ఆదివారం నృత్య పోటీలు బరం పార్క్ లో జరుగుతాయని అన్నారు. నృత్య పోటీలు నాలుగు కేటగిరీలో జరుగుతున్నాయని, వయసు ఆధారిత క్యాటగిరీలో ఆరు సంవత్సరాల కంటే తక్కువగా ఉన్నవారు మొదటి కేటగిరీలో, ఏడు సంవత్సరాల నుండి పది సంవత్సరాల వరకు రెండో కేటగిరి, 11 నుంచి 15 సంవత్సరాల వరకు మూడో క్యాటగిరి 16 సంవత్సరాలు కంటే ఎక్కువగా ఉన్నవారిని నాలుగో క్యాటగిరీగా విభజించి, క్లాసికల్, జనరల్, సోలో, గ్రూప్ డాన్స్ కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఆగస్టు 3, 2025 ఆదివారం నాడు మొదటి క్యాటగిరి తో మొదలు పెడుతున్నట్లు తెలిపారు. ఇలా ప్రతి ఆదివారం ఒక్కో క్యాటగిరి వారికే నృత్య పోటీలు నిర్వహించి ఐదవ ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు స్థాయికి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరగాలి

**-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**




**మోపిదేవి, జులై 2 (మనం న్యూస్) :** పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు స్థాయికి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. శనివారం మోపిదేవి మండలం బొబ్బర్లంకలో జిల్లా ఉద్యానవన శాఖ, 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రయివేటు లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ మేళా -2025 జరిగింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రామంలో నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టిన రైతు మత్తి కృష్ణారావు రెండు ఎకరాల భూమిలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలను సైతం తట్టుకుని నిలబడే ఆయిల్ పామ్ సాగు పట్ల రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పామాయిల్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న పరిస్థితిలో మన దేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరిగితే విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పామాయిల్ అవసరం గణనీయంగా తగ్గించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దీంతోపాటు అవనిగడ్డ నియోజకవర్గంలోని ఏకైక పరిశ్రమ కెసిపి షుగర్స్ మూత పడిన నేపథ్యంలో ఈ ప్రాంతంలో పామాయిల్ పరిశ్రమ స్థాపనకు అనుగుణంగా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగేందుకు రైతులు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు మనదేశంలో ఆయిల్ పాం సాగు, ఔషధ మొక్కల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగాల్సిన ఆవశ్యకతను గతంలో తరచూ ప్రస్తావించేవారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంఈఓ-ఓపీ పథకం ద్వారా రూ.11 వేల కోట్లు కేటాయించి నూనె ధరల్లో హెచ్చుతగ్గుల నిధి ద్వారా రైతులకు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ పథకం 2037 వ సంవత్సరం వరకు కొనసాగుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ మొక్కల కొనుగోలుపై రైతులకు నూరు శాతం సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. హెక్టారుకు రూ.20 వేల నుంచి రూ.29 వేల వరకూ ఈ రాయితీ లభిస్తుందని వివరించారు. దీంతోపాటు తోటల యాజమాన్యానికి నాలుగేళ్లకు రూ.21వేలు, అంతర్ పంటల సాగుకు నాలుగేళ్లకు రూ.21వేలు ఇస్తున్నట్లు తెలిపారు. పి.ఎం.కె.ఎస్.వై మార్గదర్శకాలకు అనుగుణంగా డ్రిప్ ఇరిగేషన్ కు 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు వర్మీ కంపోస్టు యూనిట్, చాఫ్టర్ కటర్, పంపుసెట్లు, నీటి నిల్వ నిర్మాణాలు, చిన్న ట్రాక్టర్ కొనుగోలు ఇలా అన్ని విధాలుగా రాయితీలు ఇచ్చి విస్తృత ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటికే గ్రామంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టిన రైతు కోనేరు శివ లీలాప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి జె.జ్యోతి, ఉద్యానవన శాఖ అధికారి రమేష్, జోనల్ మేనేజర్ విక్రమ్, సర్పంచ్ దొప్పలపూడి గంగాభవానీ, టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, గ్రామ ప్రముఖులు దొప్పలపూడి జగదీష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



• **కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు**

**మచిలీపట్నం, ఆగస్టు 02 (మనం న్యూస్):** పింగళి వెంకయ్య ఆశయ సాధనకు మనమందరు కృషి చేయాలి, ఆయన జయంతి పండుగగా చేసుకోవాలి అన్నారు. కృష్ణా జిల్లా ఆర్ ఎస్పీ గంగాధర్ రావు. వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న పింగళి వెంకయ్య విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటువంటి గొప్ప వ్యక్తి కృష్ణాజిల్లా వాసి కావడం మన అందరికీ గర్వకారణం అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని, పింగళి స్వగ్రామం బట్ల పెనుమర్రు లో ఒకరోజు పల్లె నిద్ర చేసి ఆ గ్రామ ప్రజలతో మమేకమవుతామని సందర్భంగా తెలిపారు. కృష్ణా జిల్లా వాసి పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకం నేడు భారతదేశ జనాభా కి స్ఫూర్తిదాయకమని అది జిల్లాకే గర్వకారణం అని అన్నారు జాతీయ పతాక యొక్క గుర్తింపును ఆ జెండా రంగుల గురించి విద్యార్థులకు జిల్లా ఎస్పీ వివరంగా తెలియజేశారు. సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ నేటి తరాలకి తెలిసే విధంగా పాఠ్యపుస్తకాల్లో పింగళి వెంకయ్య చరిత్రను ముద్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణా జిల్లా ముఖ్య కేంద్రంలో పింగళి వెంకయ్య కాంశ్య విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు పింగళి వెంకయ్య చరిత్రను నేటి యువతరానికి అందించాలని ప్రభుత్వ పరంగా జయంతి వర్ధంతి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వహించే విధంగా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో పింగళి వెంకయ్య కాంస్య విగ్రహాన్ని నిర్మాణం చేపట్టి పింగళికి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బందర్ ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులు, స్టార్ కాలేజీ డైరెక్టర్ శ్రీరామ్, వెలుగు ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రేపల్లె వసంతరావు బందరు డి.ఎస్.పి రాజా, పోలీస్ సిఐలు, సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు, స్టార్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు జిల్లా ఎస్పీ స్వీట్లు పంపిణీ చేసి వారితో ఫోటోలు దిగి ఉత్సాహపరిచారు.

## అన్నదాత సుఖమే దేశానికి సౌభాగ్యం

• **అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



**అవనిగడ్డ, ఆగస్టు 02 (మనం న్యూస్):** అన్నదాత సుఖమే దేశానికి సౌభాగ్యం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం అవనిగడ్డలోని రెవిన్యూ హాలులో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం 2025-26 మొదటి విడత లబ్ది పంపిణీ ప్రారంభ సభ జరిగింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్.డీ.ఏ ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతు అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖంగా ఉంటేనే దేశం, రాష్ట్రం సుఖంగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇరిగేషన్ రంగాభివృద్ధికి విశేష ప్రాముఖ్యత ఇచ్చి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సాగునీటి సంఘాల ఏర్పాటుతో రైతులకు క్షేత్ర స్థాయిలో సమర్థవంతమైన వ్యవస్థ అందుబాటులో తెచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 29,718 మంది రైతులకు రూ.20 కోట్ల 80 లక్షల 26 వేలు లబ్ది చేకూరనుందని ఎమ్మెల్యే తెలిపారు. అవనిగడ్డ మండలంలో 2,636 మంది రైతులకు రూ.1,84,52,000లు, మోపిదేవి మండలంలో 4,975 మంది రైతులకు రూ.3,48,25,000లు, కోడూరు మండలంలో 6,173 మంది రైతులకు రూ.4,32,11,000లు, నాగాయలంక మండలంలో 5,600 మంది రైతులకు రూ.3,92,00,000లు, ఘంటసాల మండలంలో 5,510మంది రైతులకు రూ.3,85,70,000లు, చల్లపల్లి మండలంలో 4,824 మంది రైతులకు రూ.3,37,68,000లు లబ్ది కలుగనుందని వివరించారు. ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ సంక్షేమ పథకాల గురించి విస్తృత ప్రచారం చేయకపోతే, దుర్మార్గపు, బూటకపు ప్రచారాలు చేసే వాళ్లకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ లబ్ది వివరాల చెక్కును ఎమ్మెల్యే రైతులతో కలిసి ఆవిష్కరించారు.

# అన్నదాత సుఖీభవ పథకం అమలు ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనం



- **ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

**ఇబ్రహీంపట్నం , ఆగస్టు 02 (మనం న్యూస్):** జి.కొండూరు మండలం కవులూరులో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదులకు రైతులు ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదలు, రైతులు సంక్షేమానికి ఎన్డీయే కూటమి పెద్ద పీట వేస్తుందనీ, అన్నదాత సుఖీభవ పథకం పీఎం కిసాన్ పథకంతో కలిసి అమలు చేయటం ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిబద్దతకు నిదర్శమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' పథకాన్ని లాంఛనంగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. మైలవరం నియోజకవర్గంలో సుమారు 30 వేల మంది అన్నదాతలకు రూ.20.19 కోట్ల రూపాయలు 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు. రైతన్నల ఆనందోత్సాహల నడుమ పూర్తిగా పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీఎం మోడీ వారాణసిలో 'పీఎం కిసాన్' నిధులు విడుదల, దర్శిలో సీఎం చంద్రబాబు నాయుడు 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాలను ఆన్ లైన్లో వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని వివరించారు. రైతు కుటుంబాలకు కేంద్ర సాయంతో కలిపి ఏడాది రూ.20 వేల రూపాయలు మూడు విడతలుగా అందజేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంతో అనుసంధానం చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ హామీని నెరవేరుస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలు లబ్ధి పొందుతాయని చెప్పారు. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6 వేల సాయంతో కలిపి, రాష్ట్రప్రభుత్వం మరో రూ.14 వేలు ఇవ్వనుందన్నారు. మొదటి విడతగా రైతులకు ఏడు వేల రూపాయలు వారి ఖాతాల్లో జమకానున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం, పంట నష్టాల నివారణకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతోందన్నారు. ఈ పథకం రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయటంలో అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలైన దీపం కింద మూడు ఉచిత సిలిండర్లు, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపు, అన్నదాత సుఖీభవలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు.. ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), టిడిపి నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ బిల్ ఖర్చు లేకుండా చేయాలన్నదే పీఎం సూర్యఘర్ పథకం లక్ష్యం

- **ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 02 ( మనం న్యూస్):** పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోటి మంది ప్రజలకు సౌర విద్యుత్ ఏర్పాటుకు రాయితీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది . దాదాపు 30 ఏళ్లపాటు ఉచిత విద్యుత్ పొందవచ్చు. ఒక్కో ఇంటిపై గరిష్ఠంగా 3 కిలోవాట్లకు రూ.78 వేల చొప్పున రాయితీ లభిస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ సింగ్ నగర్ లోని షాదీ ఖానా లో శనివారం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేబొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఇటీవల పీఎం సూర్యఘర్ పథకం పై విజయవాడలో కలెక్టర్ లక్ష్మీశా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగింది. దేశ వ్యాప్తంగా ఈ పథకంపై జరిగిన అవగాహన ర్యాలీ లో పాల్గొన్న తొలి ఎంపీగా ఆ ఘనత తనకే దక్కిందన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సమర్థవంతమైన నాయకుడు ప్రజలకు ఉన్నారని ఇటువంటి పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సేవ చేయడంలో ఎమ్మెల్యే బొండా ఉమా ముందువుంటారనన్నారు. అసెంబ్లీలో ప్రజల కోసం పోరాడి జీవో నెంబర్ 30 ను తీసుకొని పేద ప్రజలకు ఎంతో మేలుచేశారని కొనియాడారు. ప్రభుత్వ అధికారులతో, బ్యాంకు మేనేజర్లతో సంప్రదింపులు జరిపి నియోజకవర్గంలో ఈ పథకం ద్వారా 50 వేల ఇళ్లకు పైగా సోలార్ కనెక్షన్స్ ఇప్పించి కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ పథకం ద్వారా నియోజకవర్గాన్ని ఒక పవర్ స్టేషన్ గా మార్చే దిశగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు అడుగులు వేస్తున్నారని, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రజలకు కలిగే లాభాన్ని సబ్సిడీ సదుపాయాన్ని తక్కువ వడ్డీ రాయితీతో బ్యాంకు రుణాన్ని ఎలా అందిస్తారనే విషయం ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి, విద్యుత్ కు ప్రత్యామ్నాయంగా సోలార్ ను వినియోగించుకొని విద్యుత్ పై పెట్టే ఖర్చును తగ్గించుకొని సోలార్ మిగులు విద్యుత్ ను ప్రభుత్వానికి కొనటం ద్వారా ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా ప్రతి ఇంట్లో సోలార్ విద్యుత్తును ఉత్పందించాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ పథకాన్ని తీసుకొని వచ్చారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున డ్వాక్రా ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, బ్యాంకు మేనేజర్లు, ఎలక్ట్రిక్ సిబ్బంది, ఎడి లు, ఎఇ లతో ఈరోజు సమావేశం ఏర్పాటు చేయటం చాలా ఆనందంగా వుందన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో 1 లక్షల 18వేల ఇళ్లు ఉన్నాయని దానిలో 50వేల ఇళ్లకు సోలార్ పవర్ ను పెట్టించాలనేదే తెలుగుదేశం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు, ఈ సోలార్ పవర్ను పెట్టుకున్న వారికి రూపాయి పెట్టుబడి కూడా లేకుండా ఉచితంగా అందిస్తున్నామని, సోలార్ పవర్ ను పెట్టుకున్న వారికి 0 కరెంటు బిల్లు 450 యూనిట్లు తయారు అవుద్దని వినియోగదారుడు 300 యూనిట్లు కరెంటు వినియోగిస్తే మిగిలిన 150 యూనిట్లకు తిరిగి వారి ఖాతాలోకే నగదు జమవుతుందని... దీనివల్ల ప్రతి ఒక్క ఇంటి నుంచి విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చని, దీనివల్ల కరెంటు బిల్లు భారం కూడా ప్రజలకు ఉండదని 3 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ కు మొత్తం ఖర్చు యు.2,23,000, రాయితీ రు.78,000, వినియోగదారు చెల్లించాల్సింది రు.1,45,000, డౌన్ పేమెంట్ రు.23,000, రుణం్బ1,22,000, నెలసరి వాయిదా రు.1,352. నెలకు 450 యూనిట్లు ఉత్పత్తి అవుతాయి, యూనిట్ ధర్బ9.75 ప్రకారం యు.4,388 ఆదా, వాయిదా తీసివేస్తే రు.3,036 లాభం అని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు...

# ఘనంగా బళ్లారి రాఘవ జయంతి వేడుకలు



**విజయవాడ సెంట్రల్ ఆగస్టు 02 (మనం న్యూస్):** నాటకాలపై ప్రత్యేకాభిమానం, ప్రతిభతో తన సమయాన్ని, సంపదను నాటక రంగ పురోగతికి ఎనలేని సేవలు అందించిన వ్యక్తి బళ్ళారి రాఘవ అని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అన్నారు.

తెలుగు నాటకరంగ ప్రముఖులు. ప్రముఖ న్యాయవాది బళ్ళారి రాఘవ 145వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ డా. జి .లక్ష్మీశ స్థానిక కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్లో బళ్ళారి రాఘవ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంనుండి రాఘవకు నాటకరంగంపై ఆసక్తి ఉండేదని, ఆయన ఆసక్తిని గుర్తించిన ఆంధ్ర నాటక పితామహునిగా పేరొందిన ఆయన మేనమామ ధర్మవరం రామకృష్ణమాచార్యులు ప్రోత్సహించారన్నారు. 12వ యేట మొదటిసారి రంగస్థలంపై నటించి, నాటక రంగంలో సంచలనాలను సృష్టించి సినిమా రంగం వైపు వెళ్ళిన గొప్పనటులు బళ్ళారి రాఘవ అని అన్నారు. తొలితరం కథానాయకులలో ఆయన ఒకరని పేర్కొంటూ కళా రంగానికి ఆయ చేసిన సేవలకు గుర్తింపుగా 1981లో తపాలా బిళ్ళను విడుదల చేసారన్నారు. మొదటిసారిగా తెలుగు సినీ పరిశ్రమకు బళ్ళారి నుంచి బళ్ళారి రాఘవకు ఆ గౌరవం దక్కిందన్నారు.విశాలమైన ఆలోచనలతో జాతి ప్రగతికి, మూఢాచారాల నిర్మూలనకు నాటకరంగం ప్రధాన సాధనమని భావించి నాటకరంగం అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన మహోన్నత వ్యక్తి బళ్ళారి రాఘవ అని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 02 (మనం న్యూస్):** ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో 47 వ డివిజన్ బీజేపీ ఎస్ సీ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆకారపు విజయ కుమారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని కూటమి నేతలతో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఎంజే నాయుడు హాస్పిటల్స్ వల్లభ చౌదరి పర్యవేక్షణలో డాక్టర్ దీప్, డాక్టర్ జాఫర్, సిస్టర్స్ పునీత ,ప్రియాంక, సిబ్బంది చందు, 200 మంది స్థానికులకు ఆర్థోపెడిక్ విభాగానికి సంబంధించి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. బీజేపీ ఎస్ సీ మోర్చా మహిళా నేత ఆకారపు విజయ కుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ లో ప్రజారోగ్య సంరక్షణే ధ్యేయంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం లో పేద ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని తెలిపారు . పేదలు ఎక్కువగా జీవించే కొండ ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి స్థానిక ప్రజలతోపాటు కూటమి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నేతలు నాగోతి రామారావు, గుర్రంకొండ, దేవిన హరిప్రసాద్, శివకుమార్ పట్నాయక్, బాయిన హే రంభ కుమార్, పోతిన భేసు కంటేశ్వరుడు,యలకల అనిల్, పులిచేరి రమేష్, జేజి బాబు, అప్పలాచారి, పాపారావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 02 (మనం న్యూస్)** కేంద్ర రవాణా, ఉపరితల రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీ ఈరోజు విజయవాడ పర్యటనలో భాగంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్రంలో చేపట్టిన పలు అభివద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం ఆయన అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. గడ్కరీకి ఆలయ ఈవో వి.కె.శీనా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆశీస్సులు అందించగా, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి గడ్కరీతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

